విశాలాంధ్ర సాహితీ స్రవంతి

వాళ్ళిద్దరూ...

—కె. శివారెడ్డి

ప్రాణం తోడేసి నట్లౌతుంది
వాళ్ళిద్దరి నలా చూసినపుడల్లా—
లోకాన్ని, దేవుణ్ణికూడా
ప్రశ్నించి నట్లౌతుంది!
ఆకలి ప్రాయోపవేశం చేస్తుంది
వాళ్ళ ఉదర వితానపు పతాకంకింద
వాళ్ళిద్దరు తండ్రీ - కొడుకు
తండ్రి మోస్తున్నాడు కొడుకుని
ఉప్పు వెక్కెక్కించుకుని వీపుమీద
ఆకాశం రెప్పల కప్పు కింద
ఆకలి చిప్ప చేత్తో పట్టుకుని,
తండ్రి కుంటాయి అరవయ్యేళ్ళపైన
కొడు క్కుంటాయి యిరవయ్యేళ్ళ లోపు.
పాపం! తండ్రి మోస్తున్నాడు కొడుకుని
పాపాన్ని మోస్తున్న పుడమిలా.
'పెరాలసిస్' తినేసింది కొడుకు కాళ్ళలోని జీవాన్ని
పేరాశల్ని పెంచుకున్న తండ్రికి మిగిలింది మోత.
అతడు పుట్టినపు దెన్ని ఆశలు పొదుగుకున్నాడో కదా!
భవిష్యత్తుని రాజనాల ధాన్యపు పురిలా ఊహించి ఉంటాడు
చరమ దశలో తనకు చేదోడుగ
ఊతకర్రలా ఉంటాడని
సద్గతికి వాకిళ్ళు తెరుస్తాడని
ఎన్నెన్ని కలల కాగితాల పడవలు కట్టాడు!
ఎన్నాళ్ళ కతను నడపకపోతే
ఎంత కుమిలి క్రుంగిపోయాడు.
"జీవితం దేవుణ్ణి ప్రార్థించినపుడు
ఇంత వికృతంగా ఎందుకు సాక్షాత్కరించాడో
సర్వం తనమీద వదిలేసి
నిశ్చింతగ బ్రతకవల్సిన తండ్రికి
తను చెల్లని నాణెంలా
చెదరిన బంగరు కలలా
బరువై పోయాడు బ్రతుకంతా
గుండెల్లో కుంపటై పోయాడు"
ఇది కొడుకు స్వగతం!

* * *

సొసైటీ వాళ్ళికిచ్చింది
అడుక్కునే లైసెన్స్,
జీవితం పొదలోకి ఆశల వేళ్ళు తన్ని
నిరాశల్ని, వేదనల్ని, గాలికి బెలూన్‌లా ఊది
కలతల్ని, సలతల్ని, వెతల్ని ఉతికి
కాలం-దణ్ణెంమీద ఆరేసి
వాళ్ళు మాత్రం బ్రతుకుతూనే ఉన్నారు!

* * *

నిజంగా! జీవితం చాలా చాలా
చిత్రమైన ఆశల అలంకారాల
అపురూప సుందరి సుమా!

భారతీయ సాహిత్యంలో కరుణరసం

బౌద్ధానికి పూర్వమూ, తర్వాత అని చెందటానికి తోడ్పడిన భావాలు.

భారతీయ సంస్కృతిని విభజించవచ్చు సమాజం దానిన వ్యవస్థనుండి అర్థ దానిన వ్యవస్థకు మారే దశలో బౌద్ధం ఆవిర్భవించింది. యూరప్‌లో క్రైస్తవమతం ఏకాంపిక పరిణామానికి త్రోవతీసిందో, బౌద్ధమూ అదే ఎయోజనాన్ని నెరవేర్చింది.

సాహిత్యంలో

సాహిత్యంలో ఈ కరుణ రసం ఎలా ప్రవేశించింది?

బౌద్ధంతర్వాత రచించిన ప్రతి గ్రంథంలోనూ కరుణ ఎంతో కొంత ప్రవేశించింది, మరో విధంగా చెప్పాలంటే, కరుణరసం కనుపించే ప్రతి కావ్యమూ బౌద్ధంతర్వాత యుగంలోనిది అని నిశ్చితం గావచ్చు.

కాళిదాసు కాలంలో అశ్వఘోషుని లేఖను రాజులు తంపకమను అని ముని శిష్యులు అభ్యంతరం చెప్పారు. ఈ భావం బౌద్ధానికి పూర్వం ఎక్కడిది?

రఘువంశంలో దిలీప మహారాజు నందినీ ధేనువును రక్షించేందుకై తన దేహాన్ని ఇచ్చి యిస్తానంటాడు.

"క్షతాత్ కిల త్రాయత ఇత్యుదగ్రః
క్షత్రస్యశబ్దో భువనేషు రూఢః
రాజ్యేనతాత్ప్రాణపరీరక్షణీయ
దేహో వా కీర్తి ముతవిక్రయేణ"

(ఆపదనుండి ఇతరులను రక్షించే వాడే రాజు. ఆ మాటకు అనగాదువస్తే ఇక ఈ రాజ్య మెందుకు. ఆకీర్తి పాలైన దేహ మెందుకు.)

కరుణ రసానికి అత్యున్నత స్థానం ఇచ్చినవాడు భవభూతి.

"ఏకోరసః కరుణఏవ" అని తన ఉత్తర రామ చరితంలో కరుణరసంతో నిండాడు సీతను అడవిపాలైనిన రాముని కిప్రాయశ్చిత్తంగా తిరిగి దండకారణ్యం వచ్చి దీనంగా ఆక్రోశించ చేశాడు. రాముని విలాపం ఎలా వుంది:

"అస్మిగావా రోదతి
అపిపరకి వజ్రాదప్యహృదయం"
"శిలలు ద్రవించి ఏడ్చినవి. వజ్రాల హృదయం కూడా బద్దలయ్యేట్లుంది."

ధీరోదాత్తుడు, ధీరోద్ధతుడు అన నాయకులు ఇలా ఏడవ వచ్చునా? అందునా రాముడు ఏడవటమా?

అలంకారికుల మతం ప్రకారం ఏడవ కూడదు. అందునా దేవర్షి శిఖరంలో నిలిసి తన్నిరూపణకై సీతను అడవిపాలైనట్లు కథ కల్పించుకుని రాముడు అసలే ఏడవ కూడదు.

పై కల్పనకు విరుగుడుగానే భవభూతి రామునిచే ఏడ్పించాడు. రాముణ్ణి దేవర్షి శిఖరంనుంచి భూమి మీదికి తోశ్రాడు. సామాన్యుని హృదయాలకు హత్తుకునేటట్లు పోషించాడు.

రామ పాత్రకు వాల్మీకి వైరం చేయలేని ఉపకారం భవభూతి చేశాడు.

ఇది ఎలా సాధ్యమైంది? కరుణరసభావం ద్వారానే.

సమకాలికులు భవభూతిని మెచ్చలేదు. ఐనా అతడు లెక్క చేయలేదు "కాలాహ్యనిరవధిః విపులాచపృథ్వీ" అన్నాడు. ఆ మాట ఈనాడు నిజమైంది.

రఘువంశంలోని ఆజ విలాపంలోనూ ఈ ఛాయలు కనిపిస్తాయి శ్రీహర్షుని నాగానందం కరుణరస ప్రధానం

జనమేజయుడు సర్పయాగం చేస్తే శ్రీహర్షుడు నాగానందం చేశాడు. పాములను కాపాడి గరుత్మంతునికి ఆహారమైన వీరుని కథ అది

భట్ట నారాయణుని వేణీసంహారం రౌద్ర రస ప్రధానం భీముడు కథానాయకుడు దుర్యోధన, దుశ్శాసనులను చంపి అరక్తంతో ద్రౌపదీదేవి వేణిని ముడవటం ఈ కథావస్తువు. అంతవరకు ద్రౌపది కేశపాశాన్ని చుట్టనే లేదట.

వేణీసంహారం వచనన ఉత్తరరామ చరిత సంస్కృత సాహిత్యంలో స్థానం సంపాదించ దానికి చాలాకాలం పట్టింది. ఐనా ఈనాటికి అది నుస్థిరమైంది

సి. నారాయణ రెడ్డిగారి, నాగార్జునసాగర్, ఆకాశగంగ నుంచివంటి కావ్యాలు చదువుతుంటే ప్రతి తెలుగువాడి హృదయం స్పందిస్తుంది. మానవత్వానికి వ్యాయపడ్డ కరుణ ఆ కావ్యాలలో ప్రధాన రసమైనందున.

కరుణ ఒకటే చాలదు. క్రియాశీలత ఉండాలి. వ్యక్తి శక్తివంతుడు కావాలి గతంలా కాళ్ళుచుచూసే, త్రిశంకువిలా ఆకాశానికి ఎదగాలి.

శ్రీశ్రీ మహాప్రస్థానం ఎంతగా నన్నాకర్షించిందో, నిశారె నాగార్జునసాగర్ ఆకర్షించింది?

ఎందువల్ల? నన్ను నేనే ప్రశ్నించుకుంటున్నాను.

ఒకటి పీడిత ప్రజల హృదయాన్వేదనకు చిహ్నం, మరొకటి భారతీయ సంస్కృతిలోని మంచితనానికి ప్రతిబింబం.

మనమనరెంతా కాదాని, భారతీయ సంస్కృతిలో మంచి ఏకీ లేదు అని ఎవరైనా అంటే వాడు తన కాళ్ళను తానే నరుక్కుంటున్నాడు. తమకు తెలియకుండానే. ఆనందం, భారతీయ సంస్కృతికి వారసులారని. విశ్వనాథ సత్యనారాయణ అందుకు ప్రతినిధి అని అంగీకరిస్తున్నారన్నమాట

ఇదే తరిగితే మన దేశానికి మోక్షంలేదు. తిరిగి మధ్య యుగాల గాఢాంధకారంలోకి పోతాం.

ఇది నిజంకాదు, నేటి అభ్యుదయ సాహిత్యం భారతీయ సంస్కృతిలోని మంచి కంతకూ వారసులారాలు.

చైనాలో రిక్షావాలా, తెక్ దేశపు గనివనివారూ, తదితర అంతర్జాతీయ శ్రమజీవుల సామాన్య ధర్మాన్ని కీర్తించే సాహిత్యం మన అంతర్జాతీయతకు, ఆధునికతకూ, జాతీయ దృక్పథానికీ, భవిష్యత్ దర్శనానికి తార్కాణం దీంతోబాటు యుగయుగాల భారతీయ సంస్కృతిలో మంచికీ మనం ప్రతినిధులమనే సంగతి మరచిపోరాదు ఈ రెంటికీ వైరుధ్యం లేదు.

ఈ రెంటికీ వైరుధ్యంవున్నట్లు కొందరు అదేపనిగా ప్రచారం చేశారు.

ఇలా చేసిన వారికో బ్రిటిష్ సామ్రాజ్యవాద దళారీతనం మొదటివారు.

భారతీయుల ఆత్మాశయ దృష్టి పాశ్చాత్యుల వస్తుగత దృష్టికి పొసగదనేది పిరిసిద్ధాంతం. విశ్వనాథ వాదన ఇదే. కొందరు అభ్యుదయవాదులు అనుకునే వారు సైతం ఇలాగేనానిస్తున్నారు ఎంతటి విచిత్రకూపమి.

పాశ్చాత్య పెట్టుబడిదారీ ప్రపంచం ఇదే వేదాంత సంక్షోభంలోఉంది. క్షీణ సంస్కృతి లక్షణాలే ఆ సాహిత్యంలోనూ సామాజిక జీవంలోనూ హెచ్చుగా కనిపిస్తున్నాయి. హింస, దౌర్జన్యం, లైంగిక విశృంఖలత ప్రధానాంశాలు వీటిల్లో, నియాట్రిర్స్ హిప్పీలు - వారిభావాలను ప్రతిబింబించే సాహిత్యం విస్తృతంగా సృష్టి అవుతున్నది

1980ప్రాంతంలో బ్రిటిష్‌సాహిత్యకారులు భారతీయ యువకవులను ఎంతో ఆకర్షించారు

ఈనాటి అభ్యుదయ కవులందరికీ పైనవారి ప్రభావం ఎంతో కొంత ఉంది.

ఇది 1979. నేటి బ్రిటన్ ఆనాటి బ్రిటన్ కాదు. నేటి ఫ్రాన్స్ ఆనాటి ఫ్రాన్స్ కాదు. నేటి అమెరికా ఆనాటి అమెరికా కాదు.

యువ కవులారా జాగ్రత్త పడవలసిన విషయం ఇది.

(నాగార్జున సమ్మేళన వారి శాంతిశ్రీ కవితల సంపుటిని ఆవిష్కరిస్తూ ఎ.పి.కె.కె.ఎ. నగర శాఖలో శ్రీ ఎటుకూరి బలరామమూర్తి చేసిన ప్రసంగం.)



మే 5 వ తేదీ కార్ల్‌మార్క్స్ 152 వ జయంతి

మా రూపు! నన్నొక మనిషిని చేశావయ్యా!

(మా రూపు!)

నన్నొక మనిషిని చేశావయ్యా
కలవారిని కాకుండా
కష్టజీవి ననలు కాని
కృతయుగ త్రేతంకు సంతతి
కలి కాలపు గబ్బిలంపు
మధ్య సపు నా మనుగడ
కలవారల దోపిడితో
కష్టజీవి దరిచేరెడినను
చారిత్రక సత్యంతో
కనువిప్పు కలిగించితి
నిదుర చెందు నా మనసుకు ॥మా॥

కలవారల బ్రతుకంతా
సర్వజన శ్రేయమనే
స్వర్గపు తెర వెనుక అరుగు
శ్రమజీవుల రక్తాహరణం
"వ్రాయబడ్డ నర చరిత్ర
వర్గ కలహ చరిత్రను"చు
లోకవృత్త లోతుల్లో
వెదకి కనిన సత్యంతో
కనువిప్పును కలిగించితి
నిదుర చెందు నా మనసుకు ॥మా॥

వర్గ సహిత సంఘంతో
విశ్వజన శ్రేయమన్న
ధర్మానికి, కలవారల
పరానికి శ్రేయమనీ
వర్గ రహిత మెనప్పుడె
విశ్వజన శ్రేయమనే
ధర్మానికి సార్థకమను
చారిత్రక సత్యంతో
కనువిప్పును కలిగించితి
నిదుర చెందు నా మనసుకు ॥మా॥

పెరవులేని తెరపిలేని
వర్గ కలహ మార్గంలో
శ్రామిక సైన్య ప్రస్థానపు
పరాకాష్ఠ విప్లవమని,
ధనిక వాద దోపిడులకు
దారిద్ర్యపు దుఃఖాలకు
చోటు లేని శ్రమ జీవుల
భూ స్వర్గము కమ్యూనిజమ్మె
ఫలశృతియను సత్యంతో
కనువిప్పును కలిగించితి
నిదుర చెందు నా మనసుకు ॥మా॥

ధనిక లోక దాస్యాన్నే
దేవలోక సౌక్యమనీ
బ్రహ్మ లిఖిత సత్యమనీ
వేదాలను వల్లించే
బట్టు కులపు నా పట్టుకకు
పాతపాట. నేటి రోత
నిలువబోదు, సాగుతూంది!
నిత్యోదయ దివ్యారుణ
యుగ సృష్టికి యుద్ధమ్మని
కనువిప్పును కలిగించితి ॥మా॥

శ్రమిక స్వర్గ లోకానికి
ధనిక రాజ్య కూపానికి
నడుమ రేగు సుడిగాలుల
తలక్రిందై ఊగిపోవు
బుద్ధి జీవి నా బ్రతుకుకు
భగ్నప్రేమ స్వప్నహృదిని
వ్యథాశయ జీవితమున
శ్రమిక స్వర్గ వెలుగురేఖ
ప్రసరించియ కనులిచ్చిన ॥మా॥

దాపరికం మే మెరుగం
ధనికవాద వర్గ ధర్మ
దగ్ధమ్మే మా ధ్యేయం
"కమ్యునిస్టు విప్లవమ"ని
వణకిపోండు ధనికులార!
సంకెళ్ళను త్రెంచంగా
సర్వలోక మేలంగా
ఓ! ప్రపంచ శ్రామికులార!
ఏకమునా నిలుడంటూ!
ఎలుగెత్తిన నీ పిలుపుకు
పలికిందీ నా హృదయం ॥మా॥

— పి. వి. శివయ్య

ఆనందమంటే ఇదా!

"ఆనందం కాలం వంటిది. దూరం వంటిది. దాన్ని మనమే సృష్టించుకుంటాం. మనమే కొలుచుకుంటాం. అది మన మనుకున్నంత ఆకర్షణీయంగా, అంత అధికంగా, అంత తక్కువగా వుంటుంది."

— డాఫ్నే డూ మౌరియర్

"ఆనందం మనేది మనం జేరుకొనే స్థితివంటిది కాదు. అక్కడికి మనం ప్రయాణించే ఒక తీరు, పద్ధతి అది

— అజ్ఞాత జిజ్ఞాసువు

"ఆనందం నిరంతర కార్య కలాపాలలో యిమిడి ఉంది. మానవ ప్రకృతి అందుకు అనుగుణమైనది అది ముందికిగుంటకాదు, ముందుకు సాగుతున్న ప్రవంతి."

— జె. ఎమ్. గుడ్

"నువ్వు చెయ్యాలని కోరుకుంటే నువు చెయ్యకపోతే లేదు ఆనందం నువ్వు చెయ్యవలసిన పని పట్ల యిష్టాన్ని పెంచుకోడమే ఆనంద పరమార్థం."

— కింగ్ జార్జి

అదియేటె ఓలమ్మి!

చిత్రం: జి. వి. రమణ

"కష్టకాలంలో ఆనందం స్మృతులను తలపుకు తేవడాన్ని మించిన విధానం మరొకటుండబోదు"

— డాంటే

"సంతోషంతో త్రుళ్ళింతలాడే కుటుంబాలన్నీ ఒక దానిని మరొకటి పోలివుంటాయి. దుఃఖభాజనమైన కుటుంబాల విషయం అలాకాదు. ఒక్కొక్కటి ఒక్కొక్క ప్రత్యేకత కలిగివుంటుంది."

— టాల్‌స్టాయ్

"కార్యకారణ సంబంధాన్ని గుర్తించగలిగిన వ్యక్తి పొందినంత సంతోషం మరెవరూ పొందలేరు"

— వర్జిల్

"బ్రతుకునుజీవనయోగ్యం చేసేఆనందమన్నది పరిస్థితులపై ఆధారపడిన ఆనందం కాదు...పరిస్థితులు ప్రతికూలంగా వున్న తరుణంలో కూడా వృద్ధి చెందే, కన్నీళ్ళ మధ్యగా నవ్వు లొలికే రకం ఆనందమది, మనం మన అంతరాళాల్లో కావాలని కోడుకునే, తపించే ఆనందం ఒకటుంది. దానికి ఐయాస ఐయాలతో ప్రసక్తి లేదు. పైపై సమస్య లెటువంటివైనా, మన మనోంతరాళాల్లో పీఠం వేసుకొని, అంతరంగిక శాంతిని, తృప్తిని, హాయిని కలిగించే అనందమది. అటువంటి ఆనందానికి బాహ్య దోహదాల అవసరముండదు.

— బిల్లీ గ్రాహం

(సేకరణ: ఉమారాణి)

చిన్నకథ

కాల్ నెంబర్ 222444

అట్లూరి చౌదరాణి

ట్రింగ్, ట్రింగ్...ట్రింగ్...

మనుష్యుల నవ్వడి. ఫోను ఎత్తిన శబ్దం-

"హల్లో...ఆ...ఆ...నేను వారి అమ్మాయిని. కమలమ్మగారు సంపాదా...వారింటికా? పెళ్ళికి నగలు మీరేనా చేసేది? ఆ..ఆ..! ఒక్కనిముషం లైనులో వుండండి" మౌత్ పీస్ చేత్తోమూసి—

"మమ్మీ నీకు ఫోను" అంటూ లావణ్య రిసీవర్ టేబుల్‌మీద పెట్టింది,

(పార్వతమ్మ లోపలనుంచి వచ్చి రిసీవరు అందుకొంటుంది)

హలో, ఎవరూ మాట్లాడుతుంది..ఆ... ఆ... ఎవరూ నెల్లూరు కమలగారా ఆ నరే ననుకోండి, అనుకుంటున్నాం వున్న నగలు చెరిసిందటగా లేక క్రొత్తది తీయ..వదమా అని, యింకా వారి కనుక్కోలేదు మంచి మోడల్ వున్నవంటారా ఇరవ్వేనా అంత అర్జెంటు కాదు. హల్లో హల్లో కాస్త ఆగండి సరే రేపు వస్తాండి

అంతలో బయట నుంచి-

"అమ్మగారూ!"

"అమ్మాయ్. ఎవరో పిలుస్తున్నారుచూడు" రిసీవర్ క్రేడిల్ పైన పెట్టేస్తుంది.

లావణ్య వసారాకి వచ్చేలుపటికిఫోను మోగుతుంది.

"అమ్మగారూ".

"అబ్బబ్బ! దచ్చిపోతున్నాను తిరగలేక ఎవరదిరా... ఒక్క నిముషం ఆగండి".

ట్రింగ్... ట్రింగ్... ఫోను మోగుతూంటుంది.

లావణ్య విసుక్కొంటూ ఫోను దగ్గరకు వెళ్ళి విసుగుగా తీసి, "హలో" అని పెద్దగా అంటుంది.

ఒక్క నిముషం ఫోనులో మాట్లాడి అతివినయంగా "అమ్మ వస్తుంది" అని చెప్పి దగ్గరకు వచ్చిన తల్లికి రిసీవరిచ్చి దూరంగా జరుగుతుంది లావణ్య.

హల్లో...ఎవరూ...నియ్యపురాలాగారా! ఏమిటండీ విశేషం...ఆ...ఎదురుచూస్తూ...సారీ మా నాన్నగారి ఒక్కసారిగా యివ్వమంటారా. అలాగేనండి మాకు ఒక్కగానొక్క పిల్ల...ఆ. యింకేమిటి... ఆ... కట్నం అంతా లగ్నాలదగ్గరే యివ్వాలంటారా! సరేననుకోండి, ముందు మరొక రకంగా అనుకొన్నాం కదా... ఆ... అన్నగారు యివ్వనన్నారంటే... హల్లో... హలో... అమ్మాయి పెళ్ళికా అవునండి ఇంట్లో అడంగులకు ఎం తెలుస్తుంది కష్టం? అందుకే నా మినిస్టరు బహా మనిత్తమైన మనసు. హల్లో...హలో..." ఫోనులో అస్పష్టమైన ధ్వనులు వినపడుతుంటే సంభాషణ సరిగా సాగక రిసీవర్ క్రేడిల్‌మీద పెట్టేశాడు

తిరిగి పోను రింగవుతూ వుంటుంది.

పార్వతమ్మ వచ్చి రిసీవర్ ఎత్తి నాదే ముంది వారికి చెబుతాను. ఆ ... మరి వుంటానండీ."

అంతలో జగన్నాథంగారు ఆఫీసు రూమ్‌లో నుంచి గదిలోకి వచ్చారు.

పార్వతమ్మగారు భర్తను చూసి.

"ఏమండోయ్, యిది విన్నారా? మీ విమ్యుపురాలు ఫోను చేశారు." అంటూ కేక పెట్టి చెప్పింది

'ఇంటికెండా మనుష్యుల రంకెపెట్టకుండా దగ్గరకువచ్చి చెప్పలేవూ" అంటూ జగన్నాథంగారు కారుతున్న చమటలు తుడుచుకుంటూ, ఉస్సురంటూ కుర్చీలో కూర్చున్నారు.

పార్వతమ్మ దగ్గరకువచ్చి "కట్నం అంతా లగ్నం దగ్గరే యివ్వాలట మొదట అన్న మాటమీద లేదు. సామాన్యంగా ఒక్కసారే యివ్వాలట మీతో చెబుతానంటే చెబితేగాదు, నని అరగాలని గట్టిగా చెప్పింది

అంతా విన్న జగన్నాథంగారు కణతలు నొక్కుకుంటూ 'అలాగే చేద్దాంలే' అంటూ కుర్చీకి ఆనుకొనివడ్డాడు.

ట్రింగ్...ట్రింగ్ ..ట్రింగ్

ప్రక్కనున్న ఫోను అందుకోవి "హలో" అంటూ భర్త వంక చూస్తూ, "ఉన్నారండి, మీ పేరు?"అని అడిగి రిసీవరు భర్త చేతికిచ్చింది, పార్వతమ్మ.

"హలో, జగన్నాథమ్మాట్లాడుతుంట... కోటేశ్వరరావుగారా, అయ్యా. నమస్కారమండి"...నాస్తుయిబ్బందిగానుంటూ, మధ్య మధ్య "ఊ" కొట్టూ ఎవరో పిలుస్తున్నట్లు భార్యను సైగచేస్తాడు. భార్య అలా వెళ్ళగానే "హలో"...క్షమించండి మా ఆవిడ ప్రక్కనే వుంది. అందుకని మీకు సమాధానం చెప్పలేకపోయాను. మీడబ్బు కొందర్లోనే సర్దుతాను. ఆ...ఆ... అమ్మాయి పెళ్ళికా అవునండి ఇంట్లో ఆడంగులకు ఎం తెలుస్తుంది కష్టం? అందుకే నా మినిస్టరు బహా మనిత్తమైన మనసు. హల్లో...హలో..." ఫోనులో అస్పష్టమైన ధ్వనులు వినపడుతుంటే సంభాషణ సరిగా సాగక రిసీవర్ క్రేడిల్‌మీద పెట్టేశాడు

తిరిగి పోను రింగవుతూ వుంటుంది.

పార్వతమ్మ వచ్చి రిసీవర్ ఎత్తి "హలో... హలో... ఎవరూ రఘనినా. ఏం అమ్మా, ఇంట్లో అందరూ కులాసాయేనా? బొత్తిగా యింటికి రావటం మానేసావేం? ఆ ... మాలతి వివాహమా? ఎప్పుడూ ..వచ్చే నెలా...నుంచిది. ఒక్కసారి వచ్చి మీ మామగారి చూసి వెళ్ళకూడదూ ... ఆ ఎమిటి ... అప్పుడే ముంబాయ్‌నా అనా... కాదా తల్లి ... అల్లుడు రాబోతున్నాడు. ఈనెల్లో లావణ్య పెండ్లి వచ్చే యీ రోజుల్లో మనవణ్ణి ఎత్తితే మనవాళ్ళు అనమా తల్లీ. ఊ. ఊ. ఆశ్చర్యం...లావణ్య నీకు చెప్పలేదూ. బహుశా సిగ్గుపడి వుంటుంది. ఆ,, అవునమ్మా అంటే కాలేజీ మూసివ్వాంగా. లావణ్యకు కాబోయే మామగారు - కోడలు ఇంకా తవరటం యిష్టం లేదన్నారు. . ఆఁ? లావణ్య ఒప్పుకుందా అంటావా, రెండురోజులు అన్నం తినకుండా అలిగి కూర్చుంది తదుపు పూర్తి చేస్తానని నమ్మదగా నచ్చచెప్పాం. జాగ్రత్త మించిన ఖర్చే పెడుతున్నాం తల్లీ. ఒక్కసారి వచ్చి వెళ్ళు, వుంటాను?" అని రిసీవర్ పెట్టేసింది.

ట్రింగ్...ట్రింగ్...మళ్ళీ పోను. పార్వతమ్మగారు రిసీవరు తీసి ఎవరుబాబూ! కనుక్కొని విసుగ్గా భర్త చేతికిచ్చి వెళ్ళిపోయింది.

"హల్లో... ఆ.ఆ. జగన్నాథాన్ని. నమస్కారమండి మీరు క్షమించాలి ఇందాక మండి"...నాస్తుయిబ్బందిగానుంటూ, మధ్య మధ్య పోనులో సంభాషణకి అంతరాయంకలిగింది. అందుకే కట్ చేశాను, అందుకో ఈసంగతి ఆడవాళ్ళకి తెలియకూడదండి...అబ్బే!అదేం లేదండి. ఎలో మనం సంపాదిస్తున్నాం అనుకుంటాను...ఏమంటారు... ఆ...ఆ...మీ డబ్బు యివ్వమండా అమ్మాయి పెళ్ళి ఎలా అనా, క్షమించండి సార్! రెండు మూడు నెలల్లో సర్దుతాను. ఆ... ఆ... ఏమిటి? ఏం పెట్టి సర్దుతానన? తల తాకట్టు పెట్టి...ఆ! (వచ్చిన కోపాన్ని బిగపట్టుకొని)నా తల తాకట్టుపెట్టుకోనేవారెవరనా?" పళ్ళు పటపటలాడిస్తూ."హలో యిన్నిరోజులాగారు యింకో రెండుమాసాలు" అంటూ భార్య రావటం చూసి సంభాషణ ఆపేస్తూ" అలాగే సాయంకాలం తప్పకుండా వస్తాను" అంటూ రిసీవర్ పెట్టేశాడు.

బైటనుంచి—

"ఎవరండి. ఇంట్లో ఏమండోయ్...ఎవరూ వంకరేం! ఎవరండి యింట్లో?"

ఆ కేకలువిని లావణ్య వస్తూంటే ఫోను రింగవుతూంటుంది లావణ్య నాజూకుగా రిసీవరు అందుకొని "హల్లో" అంది.

బయటనుంచి, "ఎవరండి ఇంట్లో అంటే ఒక్కరూ వంకరేమండి". కేకలు విని మౌత్ పీస్ చెత్తో మూసి 'కొంచెం ఆగండి' వస్తున్నాను అని, ఫోన్లో "హల్లో ఎవరూ? మైథిలి ఎన్ని రోజులాంకే, ఇవాళ గుర్తుకొచ్చానన్న మాట, ఇంట్లో బోరుకొడుతోంది. కాలేజీ విశేషాలు ఏమిటే ఆ ఆ నేనెంచుకు వాలేదంటావా? నాన్నగారు వద్దన్నారు. ఎన్నిరోజులూ? ఈ వారమంతా శెలవు పెట్టమన్నారే కారణమా? ఊఁహూ నేనానే చెప్పను. మైథిలీ నమిటే ఆ నవ్వు నాక్కాస్తకైవ్వవూ? ఏమిటీ పాలకోవా ఆ.. ఆ, హషాపగా వింటూ మధ్యలో ఆ.. హాం: ఇంగారంలాంటి పేరుంటే నికనేమి ఏం కర్మే ...ఆ.. పోనీ పాలకోవా ఎంచేశాడు. (వింటూ విసుగ్గా మొగం పెట్టి) నవ్వకుండా కాస్త చెప్పు తల్లీ. మంచి నవ్వుల్లో పెట్టేశబ్దన్నావు. ఆ. కాలేజీకి రాని కారణం దాచానంటావా? అండుకని చెప్పవా? సరే! ఫోను పెట్టేస్తున్నా. ఆ. ఆ. అలా దారికి రా." ఊకొడుతూ వింటుంది. మధ్యమధ్యలో ఆ... "కస్సా? ఏం చేసేంది? ప్రాక్టికల్సు చేస్తుంటే ఆ... ఎగిరిపడిందా చచ్చు చచ్చు... అయితే ఎవరిమీదకి ఎవరూ లెక్చరర్‌మీదేనా అబ్బ కాస్త నవ్వు వుట్టేసి సరిగా చెప్పేమైతే ఆ ((నక్కనవ్వుకుంది లావణ్య)" ఒక చేత్తో బొట్టు పెట్టుకుని చూసి తిరగని నవ్వుతో "అయిన పోయి తీసుకా మీద పడ్డాడా? పాపం! అసలే అర్భకుడు. ఆ...ఆ సామాన్యంగా పోయిందా? మరి పనిష్మెంట్ ఎవరికి .. (ఆశ్చర్యంగా) కప్పని బిల్లు మీద పెట్టిన వాడికా కారణం...నువ్వు మందు తక్కువ యిచ్చావనా? మరి నాతోనా ఏం చేస్తున్నట్లు చెక్ చెయ్యవద్దూ వాడు లోపలికిపోయాని ఏడుస్తున్నాడు పాపం! వాడి నోట్లో మట్టి మైథీ హల్లో హల్లో ఏమిటే మాట్లాడవు? ఒక్క మాట చెప్పనా ఆ ఏమంటావ్ ఒక్కటే కాదు వది చెప్పు అనా ఊ అ అ గ్రత్తగా విను. మనంవరం అందా పేనుకొని వాడికి వకోమం వేస్తే పోలా. పాపం! పిల్లాడు కలవాడు. (వింటూ వింటూ లావణ్య మొహం సంతోషంతో వెలిగిపోతుంది) కక్ ఏం పొగుపుతున్నారే నేను కాకపోతే ఇంకోకళ్ళ మరి చెడకొడుతుంటే ఒక్కసారి ఇంటికి రారాదూ! ఏ మంటావ్, రకం పోనీ తేసి ఇంటా అ నా

(మిగతా పేజీలో)

కృంగదీసే జీవనభారం

చిత్రం: ఇ. గోపాలరావు, కొప్పురు.

మనుషులాడినం

అదొక్కటి తగ్గిపోతే!....

రోగి: "ఆరోగ్యం చాలా నయమండి డాక్టరుగారూ అయితే నా పిసరి పట్టుకి కాళ్ళ నరిగా ఆడటం లేదు.

డాక్టరు: "ఓహో...సరే. అది కూడా తగ్గిపోయేందుకు మందిస్తాలే."

* * * * *

26 సం॥ల, 60 మాసాలు

కోర్టు విచారణ సందర్భంగా ఒక స్త్రీని ప్లీడరిలా హెచ్చరించాడు: "నీ వయస్సెంతో నిక్కచ్చిగా చెప్పు సత్యమే చెప్తానని ప్రమాణంచేసిన విషయం గుర్తు పెట్టుకో"

అవిడ తన వయస్సు 26 సంవత్సరాల కొచ్చి మాసాలని చెప్పసాగింది.

సరిగా ఎన్ని మాసాలని ప్లీడరు క్రాస్ ఎగ్జామినేషను చేస్తూ, నిక్కచ్చి చేశాడు ఆవిడ వెంటనే, "నుమారు 60" అని చెప్పి తటుక్కున కూర్చుంది.

* * * * *

ఛాందస విద్యార్థి జవాబు!

"అప్పుడే ఫ్రైడ్రో సైకిక్ యానిడ్ తీసుకున్న వ్యక్తికి ఎమిస్తావోయ్?" అని ప్రశ్నించాడొక ప్రొఫెసరు.

ఛాందస విద్యార్థి "తుంటి జంపండి!" అన్నాడు.

* * * *

సమర్పణ: ఉమర్

ఆరు మాసాల్లో

అచ్యుతమీనన్ ప్రభుత్వ ప్రజా అనుకూల చర్యలు

[మేడే నాటికి కేరళలో అచ్యుత మీనన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరుమాసాలైంది. ఆరు, యీ మంత్రి వర్గ మెంతకాలం పదవిలో ఉంటుందిలే అన్న రాజకీయ పండితుల జోస్యం విఫలమైంది. మీనన్ ప్రభుత్వం పదవిలో కొనసాగటమేగాక, ప్రజలు గాఢంగా వాంఛించే ప్రజా స్వామ్య కార్యక్రమాన్ని చక చకా అమలు పరచడంలో ఒక కొత్త రికార్డును కూడా స్థాపించింది.]

[ప్రస్తుత కేరళ ప్రభుత్వానికి గల విశ్వసనీయ ప్రజాతంత్రాత్మకత్వాన్ని, ఏప్రిల్ 26 వ తేదీన జరిగిన రెండు ఉప ఎన్నికల్లో అది పొందిన ఘన విజయం అసందిగ్ధంగా రుజువు పరచింది.

కాని ఆ విజయాలను చూసి కంగుల్లో పిల్లులు పోసుకుంటున్నవి రెండుపార్టీలు: ఒకటి మార్క్సిస్టుపార్టీ, మరొకటి సంయుక్త కేరళ కాంగ్రెస్. మార్క్సిస్టుపార్టీ తమ కిందపడ్డా, నీలంబూర్ నియోజక వర్గంలో తన ఓటింగులన్నిటిని నిలుపుకున్నదనీ, ముఖ్యమంత్రి అచ్యుత మీనన్‌కు వ్యక్తిగతంగా తమకు 27 శాతం ఓట్లు రావడం తమకొక ఘనవిజయమనీ వాపోతూ తమ సామాన్య పట్టులను జారకొట్టి ప్రభుత్వాన్ని స్తోంది.

పోతే, సంయుక్త కాంగ్రెస్ వాదులు కొట్టాయం నియోజకవర్గంలో మార్క్సిస్టు అభ్యర్థి ఓడింపడానికిగాను తమ ఓటర్లు అచ్యుత మీనన్‌కు ఓటు వేశారనీ, నీలంబూర్‌లో ఇండిపా కాంగ్రెసు అభ్యర్థిని ఓడించేందుకుగాను మార్క్సిస్టు అభ్యర్థికి ఓటు చేశారనీ చెప్పుకొని సంతృప్తిపడుతున్నారు.

అంటే అసలక్కడ జరిగిందేమిటి? మార్క్సిస్టు, సంయుక్త కేరళ పార్టీలు రెండింటి అవసరాలు కలయికద్వారా అచ్యుతమీనన్ కాబ్బే మెజారిటిని దిగతియ్యాలని, నీలంబూరులో అక్కడ సంయుక్త పార్టీలూ ఇండిపా కాంగ్రెసూ జతపడుచు ఇండిపెండెంటు అభ్యర్థిని ఓడించాలన్న ప్రయత్నం జరిగింది. ఈ అవసరాల కలయిక విషయం వారెంత కప్పిపుచ్చాలని ప్రయత్నించినా ప్రజలు దాన్ని గ్రహించకపోలేదు.

ముఖ్యమంత్రి అచ్యుతమీనన్‌కు 66 శాతం పైగానూ, ఇండిపెండెంటు అభ్యర్థికి 50 శాతం పైగానూ ఓట్లు వచ్చాయి. ఈ రెండు విజయాలుకూడా కొత్త ఐక్యసంఘటన విధానాలు, కార్యాచరణల ప్రాతిపదికపై లభించాయనడం నిస్సందేహమైన విషయం. అచ్యుత మీనన్ నాయకత్వాన ఐక్యసంఘటన చేపట్టిన ప్రజానుకూల అభివృద్ధి కార్యక్రమాలపట్ల ప్రజల ఆమోదముద్రను నిర్వివాదంగా ప్రకటించిన విజయాలవి.

ప్రజల తీర్పు

కేరళలో కొత్తఐక్యసంఘటన ప్రభుత్వం 1969 నవంబరు 1 న ఏర్పడిన అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చింది. సంబూద్రిపాద్ ప్రభుత్వం మార్క్సిస్టుపార్టీ పొలిట్ బ్యూరో నిర్ణయంమేరకు ఎకపక్షంగా అక్టోబరు 24 వ తేదీన తన రాజీనామాను సమర్పించింది.

కేరళ రాష్ట్రం మరోమారు రాష్ట్రపతి పాలనలో ప్రవేశించింది. అక్టోబరు 18 నవే ఆమోదింప బడిన మూడంపన్నరణల సవరణ చట్టం అమలుజరుగుతుందన్న ఆశకు నీళ్ళు వదులుకోవలసిందేనా?

అన్నింట్లోకి పెద్దపార్టీఅయిన మార్క్సిస్టు పార్టీ బయటనే ఉండిపోయినపక్షాన, కాంగ్రెసేతర పార్టీల ఐక్యసంఘటన ప్రభుత్వం ఏర్పడాలని కేరళ ప్రజలు ప్రగాఢంగా వాంఛించడానన్న విషయం స్పష్టం.

అందుకనే కమ్యూనిస్టుపార్టీ, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ, ముస్లింలీగ్, ఐ.ఎన్.టి. (వారిలో మెజారిటీ)లు ప్రత్యామ్నాయ ఐక్య సంఘటన ప్రభుత్వం ఏర్పాటు అవకాశాలను ఎరిలింద నారంభించాయి.

అచ్యుతమీనన్ వాగ్దానాలు

అంతవరకూ వామపక్ష ప్రజాతంత్ర ఐక్య సంఘటనకు దూరంగా ఉన్న కేరళ కాంగ్రెస్, 1967 నాటి ఐక్య సంఘటన కార్యక్రమ ప్రాతిపదికన, యితర పార్టీలతో కలవడానికి సిద్ధపడింది. రాష్ట్రపతి పాలన విధింపును ప్రత్యక్షంగా తొడ్పడినట్లయితే ప్రజల్లో తమకున్న కాస్తపాటి బలం కూడా నన్నగిలుతుందన్న భయంతో, అప్పటికంతా చీలిపోని కాంగ్రెస్, ఆటువంటి ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి తోడ్పడనని స్పష్టం చేసింది

సంబూద్రిపాద్ తన మంత్రి వర్గపు రాజీనామాను గవర్నరుకు సమర్పించి నప్పుడు కూడా, కాపు పక్షపు రద్దు చేయాలని సరిహద్దువ్యవస్థలు మధ్యంతర ఎన్నికలు జరగాలనే సలహా ఇచ్చాడు. అంటే కనీసం ఆరునెల్లపాటు రాష్ట్రపతిపాలన అన్నమాట. కేరళ ప్రజలు అందుకు అనుకూలంగా లేరని మార్క్సిస్టు నాయకులకూ తెలిసినదే తమ ఒంటెద్దు పెత్తందారీ పోకడలను వ్యతిరేకించే కమ్యూనిస్టుపార్టీనీ, తదితర పార్టీలనూ మిరహాయించి, తమ స్వంత మంత్రి వర్గాన్ని ఏర్పాటుచెయ్యడమే మార్క్సిస్టుపార్టీ వాంఛ అన్న విషయం స్పష్టం.

అయితే వారి దురదృష్టంకొద్దీ, అచ్యుత మీనన్ నాయకత్వాన కొత్త ఐక్యసంఘటన ప్రభుత్వం 1969 నవంబరు 1 న ఏర్పడింది. అధికారం చేపట్టిన వెంటనే, అచ్యుతమీనన్ రెండు ప్రకటనలు చేశాడు:

1. 1967 నాటి ఐక్యసంఘటన కార్యక్రమాన్ని సత్వరమే, లోపరహితంగా అమలుజరపడమే కొత్త ప్రభుత్వం ఆశయం.

2. ఎవరు చేస్తున్నారని కాకుండా, ఏమి చేస్తున్నారన్న ప్రాతిపదికపై కొత్త ప్రభుత్వ చర్యలపై తీర్పు చెప్పవలసిందిగా అచ్యుతమీనన్ కోరాడు.

మొత్తంమీద ఎతికలూ ప్రజలూ కొత్త ప్రభుత్వం ఎన్నాటుకు స్వాగతం చెప్పారు.

మార్క్సిస్టు పార్టీ నాయకులు మాత్రమే 'ఎడిరోహణ ప్రభుత్వం' అంటూ నానా హంగామా చేసి, వెనుకటి కాంగ్రెసు పాలకుల్లాగే తమకు కడుపు మంటను ప్రకటించారు.

ప్రభుత్వాన్ని సర్వత్రా తాము వ్యతిరేకిస్తామనీ, దానితో తాము చేసే పోరాటాన్ని "విధ్వంసకారక శక్తుల్లోకి పోలాల్లోకి దారితీస్తామనీ ప్రగల్భాలు పలికారు.

కేంద్రంలో ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల మూపేపాటి ప్రహసనాన్ని చూడడానికి కూడా వారు సంసిద్ధత చూపలేదు.

మార్క్సిస్టుపార్టీవారి ఈ అనుచిత ప్రతికూలాన్ని లెక్కచెయ్యకుండా కొత్త ఐక్య సంఘటన ప్రభుత్వం తన కార్యక్రమాలను ప్రారంభించింది. రెండు ప్రభుత్వాల మధ్య గల మార్పును ప్రజలు త్వరలోనే గ్రహించారు.

సమష్టి కృషి సత్వర కార్యాచరణ

కొత్త ఐక్య సంఘటనలోగాని, కొత్త ప్రభుత్వంలోగాని ఏ ఒక్క పార్టీ పెత్తనమూ లేదు. అన్ని పార్టీలూ సమాన హక్కులు కలిగిన సమాన భాగస్వాములు. ఐక్య సంఘటనకు అన్ని పార్టీల ప్రతినిధులూ సంయుక్త సమావేశ కర్తలు. ముఖ్యమైన విధానాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి గాను తరచుగా సమావేశాలు జరుగుతున్నాయి

జిల్లాల, నియోజకవర్గాల స్థాయిలో ఐక్య సంఘటన కమిటీలు ఏర్పడ్డాయి పూర్వంలాగా కాకుండా సంయుక్త కృషి పద్ధతిగా అచరణ జరుగుతోంది

పూర్వపు ఐక్యసంఘటన ప్రభుత్వం 1967 నాటి కార్యక్రమంలో ముఖ్యం కానివనీ, ఆచరణ సాధ్యం కానివనీ ఒదిలేసిన అంశాలను కొత్త ఐక్య సంఘటన ప్రభుత్వం చకచకా అమలు జరప నారంభించింది దానితో కార్మికులు, కర్షకులు, మధ్యతరగతివారూ ఆచరణలో వచ్చిన మార్పును గమనించారు.

లంబగొండి తనానికి వ్యతిరేకంగా ప్రజా ఎతివిడులు, ప్రజా నాయకులు తీవ్రమైన వర్ణన తీసుకోవాలని కొత్త ఐక్యసంఘటన తన మ్యానిఫెస్టోలో స్పష్టం చేసింది.

లంబగొండి తన మన్నుది కేరళలో పెద్ద పీకగా పరిణమించుటమేగాక, అనేక మంత్రి వర్గాల ఏకగ్రీవతకు దారితీసిన సంగతి అందరికీ తెలిసినదే. ప్రజల ఐక్యసంఘటన ప్రభుత్వం లంబగొండితనానికి వ్యతిరేకంగా తీసుకున్న తక్షణ చర్యలు ప్రజల హర్షించాయి

అయితే, దరిమిలా మార్క్సిస్టుపార్టీ ప్రభుత్వం ఏమాత్రమైనా ఐక్యసంఘటన ఉనికినుంచి దూరమైనదిగా లంబగొండి వ్యతిరేక బిల్లు ఆమోదించకుండా మార్క్సిస్టుపార్టీ మొట్టో శాసనారంభం చెయ్యడం దీనికు దాన్ని వ్యతిరేకించడం ప్రజలు మరచిపోలేదు

కొత్త ఐక్యసంఘటన ప్రభుత్వం అందరు పూర్తిగా భిన్నంగా వ్యవహరించింది. నాధ్యమైనంత త్వరగా అవినీతి నిరోధకబిల్లును ప్రవేశపెడతానని ప్రకటించింది. ఆ బిల్లు ఆమోదింపబడేలోగా ఒక ఆర్డినెన్సును అమల్లో పెట్టింది. దాని ప్రకారం ప్రజల్లో ఎవరైనా సరే ముఖ్యమంత్రికోటాలు, ఏ మంత్రిమీదనైనా చేసే ఆరోపణ నైనా ప్రాథమికవిచారణ జరిపేందుకు ఏర్పాట్లు చెయ్యబడ్డాయి.

ప్రజానుకూలమైన చర్యలు

* మార్క్సిస్టుపార్టీ నాయకులు, కమిటీలు లంచపూర్వకమైన, మాట పూర్వకమైన విధానాలద్వారా స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌లో నుమారు 700 మందికి అక్రమంగా ఉద్యోగాలిచ్చారు. ఆ 700మంది ఉద్యోగాలూ రద్దుచెయ్యాలని ప్రభుత్వంనిర్ణయించింది.

* మార్క్సిస్టుపార్టీకి చెందిన ముగురు మంత్రులూ, కేరళ సోషలిస్టుపార్టీకి చెందిన కే॥ కే॥ కార్మిక మంత్రిమీదా (లాసనసక తీర్మానం మేరకు) విచారణకు ఆజ్ఞ జారీచేసింది.

* అచ్యుతమీనన్ మంత్రివర్గం విదేశీ సాయాలకు లైసెన్సు లిచ్చే (లంబగొండి తనానికి ఆకరమైన) కంట్రాక్టు పద్ధతికి స్వస్తి చెప్పి, బహిరంగ వేలం పద్ధతిని ప్రవేశపెట్టింది

* రాష్ట్రరోడు రవాణా సంస్థలో ఉద్యోగ నియామకాల అధికారాన్ని కొత్త ప్రభుత్వం సర్వీసు కమీషనుకు (లాసనసక తీర్మానం మేరకు) అప్పగించింది. దరిమిలా ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నసంస్థల్లోను, ప్రభుత్వం స్థానంలో కార్పొరేషన్లలోను ఉద్యోగాల భర్తీ మొత్తం సర్వీసు కమీషనే చెయ్యాలనేదాన్ని నిర్ణయించింది

ఈ నిర్ణయాన్ని మార్క్సిస్టుపార్టీ అధినుండీ వ్యతిరేకిస్తూ వచ్చింది. మాత్రివర్గం చేసిన యీ తప్పు - అవినీతి, బంధుప్రీతి,

శ్రీ సి. ఉన్నిరాజా

అశేష ప్రజాదరాన్ని మూటగట్టుకొన్న ఒక కార్మికనాయకుడు తొలగించివేస్తుంది.

కమతీర్పులపై కొత్త ఐక్య సంఘటన ప్రభుత్వం దాడిచేస్తుంటే పూర్వపు తప్పుడుంటూ పార్టీ గూండా - పోలీసు రాజ్యం నాగిస్తున్నదంటూ మార్క్సిస్టుపార్టీ నాయకులు అరుచుండే దుష్ప్రచారం నాగిస్తూ వచ్చారు అయితే వారి దుర్వ్యవస్థకొద్దీ కార్మిక కర్షకులంతాబాటు ప్రజలెవ్వరూ ఆవాస రహితమైన వారి యీ ఆరోపణలను విశ్వసించడం లేదు.

అందుకు భిన్నంగా మార్క్సిస్టుపార్టీ ఏకపక్ష నిర్ణయాలకు అనుకూలంగా పోలీసు శాఖను వ్యవహరించడం లేదని ప్రజలందరూ సంతోషిస్తున్నారు. సంబూద్రిపాద్ పాలనలో మార్క్సిస్టుపార్టీ సభ్యులకు, వారి అనుచరులకు మాత్రమే పోలీసురక్షణ కలుగుతుండేది. ఇతరులకు రక్షణ లభించేదాదు (ప్రముఖ సోషలిస్టు నాయకుడు అంబూరి సంబూరిపాద్‌గారు పెద్ద కబుర్లు చెప్పారా. ఆవగణ్యుడు మార్క్సిస్టు పార్టీ వదిలిన పోరాటాలు పట్టుకే న్యాయ సమ్మతమైనవిగా పరిగణించిన బహుశాంచే.

పోలీసువిధానవివరణ

పోలీసులు కార్మిక కర్షకుల న్యాయ విహితమైన పోరాటాల్లో జోక్యం చేసుకోకుండా నిష్పాక్షికంగా వ్యవహరిస్తారని మంత్రి వర్గం ప్రకటించుకుంది. అయితే, ప్రజలకు వారే రాజకీయ పార్టీకి చెందినవారైనా సరే దన ప్రాణ మాన రక్షణ ఏర్పాట్లు జరుగుతాయి. చట్టాన్ని ఎవ్వరూకూడా తమ చేతుల్లోకి తీసుకోవడమన్నది సహింపబడదు.

కనానికి మార్క్సిస్టుపార్టీ నాయకులకు మింగుడుపడని అంశమే యిది 'పాలకుడుగా' ప్రత్యేకాధికారాన్ని వాడుకోల్పోయాడు.

అచ్యుతమీనన్ మంత్రివర్గం అనుసరించిన కార్యక్రమాలనుబట్టి యీ మంత్రి వర్గం దనిక స్వార్థపర వర్గాలకు అనుకూలంగా ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరించిందనిగాని ఎవ్వరూ పల్లెత్తుమాట అనే అవకాశం లేదు కాగా, దాని పోలీసు విధానం కార్మిక కర్షకులను అణచివేదిగా ఎలా ఉంటుంది?

అయితే, గత అనుభవాల్లోనూ పోలీసులు బలప్రయోగం చెయ్యలేదా? గత్యంతరంలేని స్థితిలోచేశారు. మార్క్సిస్టుపార్టీ బుద్ధిహీనత్వం రాష్ట్రంలో అనేక హింసా కృత్యాలకు పూనుకుంది బస్సులు, కర్మాగార కార్యాలయాలు తగులబెట్టింది. ఆస్పత్రుల లోకిచొచ్చి రోగులపైన దైవకం ప్రదర్శనకు ఎసిగారు. ప్రభుత్వ కార్యాలయాలపై దాడిచేశారు.

అటువంటి పరిస్థితిలో ప్రభుత్వానికి వేరే గత్యంతర మేముంది? విపక్ష ప్రతిమాత పద్ధతిలో ప్రభుత్వ కమ్యూనిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా 1959 నాటి రోసిపోయిన 'విముక్తి పోరాటం' పద్ధతిలో మార్క్సిస్టు పార్టీ రెచ్చగొట్టిన దౌర్జన్య కార్యకలాపాలను అణచివేయడానికి పోలీసులు బలప్రయోగానికి పూనుకోక గత్యంతర మేముంది?

అందువేతనే ప్రజల్లో తనకు వ్యతిరేకత ఉన్నా, విరక్తరాగంగా ప్రచారం చేస్తున్నా కూడా, పోలీసుల 'నిర్బంధ విధానానికి' వ్యతిరేకంగా మార్క్సిస్టుపార్టీ ప్రతిధ్వనులు కూడా లేకపోయింది. తత్ఫలితంగా మార్క్సిస్టుపార్టీ అనుసరిస్తున్న హింసాయుత ఛాయలతో ఎద్దుకులను ప్రజలు అసహ్యించుకుంటున్నారు.

కొన్ని సందర్భాల్లో పోలీసులు మితిమీరి ఉండవచ్చు. ప్రభుత్వం ఆ విషయాన్ని కాదనడంలేదు. హత్యాదారాలు జరిగాయని ఫిర్యాదువచ్చిన సందర్భాల్లో పోలీసుకాల్పులపై బహిరంగ విచారణకు కూడా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

పోలీసు చర్యలకు పూర్వరంగం

పూర్వపు ఐక్యసంఘటన ప్రభుత్వంలో మార్క్సిస్టుపార్టీ ముఖ్యమంత్రి చేతిలోపోలీసు శాఖ కూడా ఉన్న రోజుల్లో ఐక్యులను తమకు వ్యతిరేకులుగా మార్చివేయడానికి పోలీసు శాఖ ప్రదర్శించిన ప్రదర్శనం, ప్రజలను విసరడంవంటి దౌర్జన్య తర్కాలు జరిగిన సంఘటనల్లోని అమాయకులకు కూడా అన్నట్లో న్యాయమైన కోర్కెల కోసం జరిగిన కొన్ని కార్మిక, కర్షక, ఉద్యోగుల, వ్యవసాయకార్మిక ప్రదర్శనలు తమ పార్టీ నాయకత్వాన జరగలేకన్న కారణంచేత, బాలా దానుగంగా ఊతుకంగా అన్నటి ముఖ్యమంత్రి అణచివేశారు. అందువేత వారిచ్చిన దర్శనాలు వల్లించడమూ దయ్యాలు వేదాలు వల్లించినట్లే వుంటుంది

ఈనాడు పరిస్థితులు మారాయి కొత్త ఐక్య సంఘటన ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధమైన పోలీసు విధానాన్ని అనుసరిస్తుంది అనే మా ప్రభుత్వం కోరుకొంటుంది. పోలీసులపైన రాజకీయకార్యకర్తల ప్రోద్బలం వల్లను విపరీతమైన దౌర్జన్య తర్కాలు జరిగిన సంఘటనల్లోను అమాయకులైన కూడా అన్నట్లో న్యాయమైన కోర్కెల కోసం జరిగిన కొన్ని కార్మిక, కర్షక, ఉద్యోగుల, వ్యవసాయకార్మిక ప్రదర్శనలు తమ పార్టీ నాయకత్వాన జరగలేకన్న కారణంచేత, బాలా దానుగంగా ఊతుకంగా అన్నటి ముఖ్యమంత్రి అణచివేశారు. అందువేత వారిచ్చిన దర్శనాలు వల్లించడమూ దయ్యాలు వేదాలు వల్లించినట్లే వుంటుంది

ఈనాడు పరిస్థితులు మారాయి కొత్త ఐక్య సంఘటన ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధమైన పోలీసు విధానాన్ని అనుసరిస్తే వుంటుంది

ఈ విధానం ప్రకారం పోలీసు సిబ్బంది కొత్త ప్రభుత్వం నుండి సర్వీసు కమీషనుకు (లాసనసక తీర్మానం మేరకు) అప్పగించింది. దరిమిలా ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నసంస్థల్లోను, ప్రభుత్వం స్థానంలో కార్పొరేషన్లలోను ఉద్యోగాల భర్తీ మొత్తం సర్వీసు కమీషనే చెయ్యాలనేదాన్ని నిర్ణయించింది

ఈ నిర్ణయాన్ని మార్క్సిస్టుపార్టీ అది నుండీ వ్యతిరేకిస్తూ వచ్చింది. మాత్రివర్గం చేసిన యీ తప్పు - అవినీతి, బంధుప్రీతి,

బెట్టడం. పోలీసులపైన రాజకీయకార్యకర్తల పోరాటి సంఘ వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా మాత్రమే ప్రభుత్వ నిర్బంధ యంత్రాంగం ఉపయోగింపబడుతోంది. ఈ విషయంలో ముఖ్యమంత్రిఅచ్యుతమీనన్ మార్చి 26 వ తేదీన శాసనసభలో విశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ చెప్పిన క్రింది మాటలు గమనార్హం.

"మార్క్సిస్టు పార్టీ శాంతియుతంగా ఆందోళన జరిపినంత కాలం పోలీసు నిర్బంధానికి అవకాశమే వుండకోడు అయితే, దౌర్జన్య తర్కాల ద్వారా యీ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి వారు పూనుకొన్నప్పుడు మాకు వేరే గత్యంతరమేముంటుంది? పోలీసు నిర్బంధ కాండ వుండదనే మా ప్రభుత్వం కోరుకొంటోంది..నంబూద్రిపాడ్‌గారూ. ఆయన పార్టీ వారూ అయినాలతో పోరాడుతామని (పనిటి ది, అలా చేస్తున్నప్పుడు పోలీసులు కేరళం నాకీ మాకుల్ నిలబడి చూడబడ్డారా?'

ఇటీవలి పరిణామాలు యీ విషయాన్నే రుజువు చేశాయి గత రెండు మూడు మాసాలుగా, చివరికి మార్క్సిస్టుపార్టీ వారిగుండి గూడా 'పోలీసుల అత్యాచారాల' విషయమై ఫిర్యాదులు రాకపడలేదు. ఎందుచేత? మొత్తంమీద మార్క్సిస్టుపార్టీ తన

(మిగతా 4 వ పేజీలో)

కాంబోడియాలో అమెరికా విద్రోహం

నొరోడమ్ సిహనౌక్ రాజుగారుని నాయకత్వంలో కాంబోడియా, తటస్థ విదానాన్ని అవలంబిస్తున్న కాంబోడియానూ, మార్చి 18 వ తేదీన జరిపిన అకస్మాత్తు దాడిలో విరోధులు అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. ఇదేదో అకస్మాత్తు సంఘటన అనుకుంటే అది పొరపాటే అవుతుంది అమెరికన్ సామ్రాజ్యవాదం కాంబోడియాలో దీర్ఘకాలంగా కొనసాగిస్తూ వచ్చిన తోక్కాటికి. దురాక్రమణకి వక్రవధానమే యీ కుట్ర.

కాంబోడియా జాతిస్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా అమెరికా కుట్ర 1954, సెప్టెంబరు 8 న ప్రారంభమైందని చెప్పవచ్చు ఆరోజు నే అమెరికా సీటో దురాక్రమణ కూటమి (ఆగ్నేయాసియా ఒడంబడిక రాజ్యకూటమి)ని ప్రారంభించి కాంబోడియాను తన "రక్షణ పరిధి." క్రిందకు తీసుకుంది.

ఫిబ్రవరి - మార్చి 1956 :

కాంబోడియా సరిహద్దున మూడ్యుమూడు, ఆర్థిక దిగ్బంధాన్ని అమలుజరపనీ ఉద్యాన కాంబోడియా ఎగుమతి దిగుమతుల వ్యాపారాన్ని దెబ్బతియ్యనీ దక్షిణ వియత్నాం, థాయిలాండ్ దేశాలకు అమెరికన్ సామ్రాజ్యవాదులు దుర్బోధ చేశారు.

జూన్ 1958 :

దక్షిణవియత్నాం కీలుబొమ్మలు, అమెరికా అజ్ఞల మేరకు, కాంబోడియాలోని స్టుంగ్ ట్రెంగ్ రాష్ట్రంలోకి 1000 మంది సైనికులను పంపడమేకాక, సరిహద్దు స్తంభాలను కాంబోడియా రాజ్య ప్రాంతంలో మూడు కిలోమీటర్ల లోపలకు నెట్టుకుపోయారు.

సి. ఐ. ఎ. పాత్ర

1958 చివరిభాగం

కాంబోడియాలో దక్షిణ వియత్నాం కీలుబొమ్మప్రభుత్వ "ప్రతివిధి" ఎస్.ఎర్.లాంగ్‌హ్యూ (అమెరికా కేంద్ర గూఢచారి సంస్థ సిఐఎ) రూపొందించి అవే కాంబోడియన్ దేశద్రోహి బాంకాక్‌లో కలుసుకొని, కాంబోడియాలో తిరుగుబాటుకు ప్రయత్నించమని, నరోదమ్ సిహనౌక్‌ను హత్య చెయ్యమనీ ప్రోత్సహించారు. అంతటే యీ రెండు ప్రయత్నాలూ కూడా విఫలమయినవి. తర్వాత మొరర్ కాంబోడియాలో తిరుగుబాటు ప్రయత్నాలు కూడా విఫలమయినవి.

జనవరి 1959 :

కాంబోడియాలోని అమెరికా రాయబార కార్యాలయోద్యోగి అయిన విక్టర్‌మబ్బుయీ అనే వ్యక్తి ఎస్.ఎర్.లాంగ్ హ్యూతోను, కాడుబారి బోసి స్కోక్ ఖాన్, దాప్‌చువాన్ (నీమీస్ రాష్ట్రంలోని రాయల్ సైన్యం కమాండరు)కూడ కలసి నీమీస్ రాష్ట్రంలో సాయుధ తిరుగుబాటు విషయమై పథకాలను తర్కించారు. కాంబోడియన్ ప్రభుత్వం యీ కుట్రను పసిగట్టి తనగ్రాని, దాన్ని భగ్నంచేసింది. దాప్ చువాన్ కాల్చి చంపబడ్డాడు. ఎస్.ఎర్.లాంగ్ హ్యూ కాంబోడియా నుండి బహిష్కరింపబడ్డాడు

పురిటిలోనే నంధికోటిన యీప్రయత్నం తర్వాత 'క్విక్ రెస్పాన్స్ కమిటీ' అనే సంస్థను స్థాపించవలసిందిగా కాంబోడియన్ అభివృద్ధి నిరోధకులకు అమెరికన్ సామ్రాజ్యవాదులు ఆజ్ఞలు జారీచేశారు. థాయ్‌లాండ్ దక్షిణవియత్నాం దేశాల్లో రక్షణపొందుతున్న కాంబోడియన్ అభివృద్ధి నిరోధకులు "స్వతంత్ర కాంబోడియా సైన్యం" పేరున ఒక సైన్యాన్ని స్థాపించారనీ, మరోవంక, కాంబోడియాలో దొంగతనాలు, లూటీలు, హత్యలు మొదలైన తిరుగుబాటు కార్యకలాపాలను కొనసాగించేందుకుగాను రౌడీలను, గూండాలను, ఇండిపోట్లను కూడగట్టాలనీ సలహా ఇచ్చింది అదే సమయంలో, జాతీయ స్థాయిలో తిరుగుబాటును రెచ్చగొట్టేందుకుగాను దక్షిణ వియత్నాం, థాయిలాండ్ దేశాల్లో "స్వతంత్ర కాంబోడియా వాణి"ని అమెరికా, దాని కీలుబొమ్మలూ స్థాపించారు.

ఆగస్టు 31. 1959

అమెరికా గూఢచారిసంస్థ రాజప్రాసాదంలో బాంబులవేటను ఏర్పాటు చేసింది. ఆ వేటను పరిశీలించ రాజప్రాసాదంలోని కార్యాలయ చీఫ్ అఫ్ ప్రోటోకాల్‌తోబాటు ఇద్దరు వ్యక్తులు మరణించారు ఈ కుట్రలో ప్రధాన పాత్రధారి అయిన 'హోన్‌నివియత్' (వియత్నాం అన్న) వ్యక్తి ప్రధాన పంపాదకుడు పానివిన్ శాంగన్ అరెస్టు అయినాడు. తర్వాత ఉరితీయబడి, తగ్గుముఖపట్టి బడ్డాయి

జనవరి 1959 :

కాంబోడియాలోని అమెరికా రాయబార కార్యాలయోద్యోగి అయిన విక్టర్‌మబ్బుయీ అనే వ్యక్తి ఎస్.ఎర్.లాంగ్ హ్యూతోను, కాడుబారి బోసి స్కోక్ ఖాన్, దాప్‌చువాన్ (నీమీస్ రాష్ట్రంలోని రాయల్ సైన్యం కమాండరు)కూడ కలసి నీమీస్ రాష్ట్రంలో సాయుధ తిరుగుబాటు విషయమై పథకాలను చర్చించారు. కాంబోడియన్ ప్రభుత్వం యీ కుట్రను పసిగట్టి తనగ్రాని, దాన్ని భగ్నంచేసింది. దాప్ చువాన్ కాల్చి చంపబడ్డాడు. ఎస్.ఎర్.లాంగ్ హ్యూ కాంబోడియా నుండి బహిష్కరింపబడ్డాడు

పురిటిలోనే నంధికోటిన యీప్రయత్నం తర్వాత 'క్విక్ రెస్పాన్స్ కమిటీ' అనే సంస్థను స్థాపించవలసిందిగా కాంబోడియన్ అభివృద్ధి నిరోధకులకు అమెరికన్ సామ్రాజ్యవాదులు ఆజ్ఞలు జారీచేశారు. థాయ్‌లాండ్ దక్షిణవియత్నాం దేశాల్లో రక్షణపొందుతున్న కాంబోడియన్ అభివృద్ధి నిరోధకులు "స్వతంత్ర కాంబోడియా సైన్యం" పేరున ఒక సైన్యాన్ని స్థాపించారనీ, మరోవంక, కాంబోడియాలో దొంగతనాలు, లూటీలు, హత్యలు మొదలైన తిరుగుబాటు కార్యకలాపాలను కొనసాగించేందుకుగాను రౌడీలను, గూండాలను, ఇండిపోట్లను కూడగట్టాలనీ సలహా ఇచ్చింది అదే సమయంలో, జాతీయ స్థాయిలో తిరుగుబాటును రెచ్చగొట్టేందుకుగాను దక్షిణ వియత్నాం, థాయిలాండ్ దేశాల్లో "స్వతంత్ర కాంబోడియా వాణి"ని అమెరికా, దాని కీలుబొమ్మలూ స్థాపించారు.

1960 :

కాంబోడియా తీరంలో ఉన్న అయిదు ద్వీపాలను తిరిగి అప్పజెప్పవలసిందిగా కాంబోడియాపై ఒత్తిడి తేవలసిందిగా 1960 లో యీ ఎంబా. కాంబోడియా పరిహద్దు సమీపంలో. కాంబోడియాను బెదిరించేందుకుగాను ఒక సైనిక విన్యాసాన్ని కూడా ప్రదర్శించింది

ఆగస్టు 1962

అమెరికా ప్రోద్బలంతో ఏర్పడిన ఒక గూఢచారి వలయాన్ని కాంబోడియా ప్రభుత్వం, బయటపడుగాలి, అరుగురు అమెరికన్లను, వారి కాబేదారులను అరెస్టుచేసింది.

అలా అరెస్టు చెయ్యబడిన నలుగురు అమెరికన్లలోనూ ఒకరు. కాంబోడియాలోని అమెరికన్ సైనిక సలహాదారు.

మే 1963 :

శక్తివంతమైన బాంబు ప్రయోగంద్వారా నీహనౌక్ పైమనోహత్యాప్రయత్నంజరిగింది. ఈ బాంబు దక్షిణ వియత్నాంనుండి వచ్చి పడింది.

జూలై 26. 1963 :

హాంగ్‌కాంగ్‌నుండి, అయిదు పెట్టెలు నిండుగా ప్రేలుడుపదార్థాలు కాయోహాంగ్ అన్న ఓడమీద ఫ్రాన్సిస్‌లోని అమెరికా రాయబార కార్యాలయానికి పంపబడ్డాయి వాటిని కాంబోడియన్ అధికారులు పట్టుకొన్నారు,

ఆగస్టు 27, 1964 :

అమెరికా అజ్ఞల మేరకు 'ఫ్రీడ్ సరీ' సభ్యులు నలుగురు కాంగ్‌హాంగ్‌దాప్ రాష్ట్రంలో నరోదమ్ నీహనౌక్ పై హత్యాప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నం విఫలం కాగా, దోషులు నిర్బంధింప బడ్డారు.

1962-64 :

అమెరికా, దక్షిణవియత్నాం, థాయిలాండు ప్రభుత్వాలు కాంబోడియాను వ్యతిరేకంగా 14.33 రెట్లుగొట్టే దుర్మార్గమైన దాడుల వందలాది పాల్పడ్డాయి వారి దుష్టవర్తనలవల్ల వందలాది కాంబోడియన్లు అసువులు కోల్పోయారు.

1964 :

అమెరికా, దాని తొత్తులూ, ఏప్రిల్లో థాయి సైన్యాలు ప్రియా విహియార్ దేవాలయంపై చేసిన దాడి, తీసెంబరులో కాంబోడియాలోని దాతా గ్రామంపై అమెరికాకు, దక్షిణ వియత్నాం తొత్తులకూ చెందిన 50 విమానాలు జరిపిన దాడులతోబాటు 1312 రెట్ల గొట్టే దాడులు చేశాయి.

1967-68 :

ఈ దశలో అమెరికా, దాని తొత్తులూ చేసిన దుర్మార్గమయినవైన దాడుల సంఖ్య 3020 పెరిగింది. ఈ దాడులు ఎల్లవేళ దాడులకన్న తీవ్రమైనవి.

1969 :

ఈ సంవత్సరం మొదటి అయిదు మాసాల్లోనే, అమెరికా, దాని తొత్తులూ మొత్తం 427 ఘాతుకాలకు పూనుకొన్నాయి. క్రేక్, మిల్రోత్ జిల్లాలపై రసాయనాలు జల్లడం ద్వారా 7,000 హెక్టార్లదగ్గర రబ్బరు చెట్లను, 60 శాతం ఆకులనూ నాశనం చేశారు. దాన్ ఆనగట్ట ప్రాంతంపై మూడుమైల దాబుబాంబుల జరపడంద్వారా 26 మంది పౌరులను పొట్టన పెట్టుకొన్నారు. 11 మంది యితరులను క్షతగాత్రులను చేశారు.

మార్చి 18, 1970

అమెరికా సామ్రాజ్యవాదుల ప్రోత్సాహంతో కాంబోడియాలో అమెరికాతొత్తులైన లోన్‌నోల్-సిరిక్ మతక్